క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బయ్యారం: మండలంలోని వెంకట్రాంపురం ఉన్నత పాఠశాలలో 1996–97 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం గురువులు ఎ.వెంకటేశ్వరరావు, బస్వ వెంకటేశ్వర్లును సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించాలి



గార్ల: మండలంలోని సత్యనారాయణపురంలో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్‌ను వెంటనే ప్రారంభించాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బి.హరినాయక్, ఉపసర్పంచ్ శ్రీలత, ఎం గిరిప్రసాద్, సరిత, రాధ, శారధ, తదితరులు పాల్గొన్నారు.

వెంచర్లలో రోడ్ల తొలగింపు

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని శనగపురం రోడ్డులో అనధికార వెంచర్లలలో గల రోడ్లను మున్సిపల్ సిబ్బంది సోమవారం జేసీబీతో తొలగించారు. ఈసందర్భంగా టీపీఓ నవీన్ మాట్లాడుతూ.. లేవుట్ అనుమతులు తీసుకోకుండా ప్లాట్ల విక్రయాలు, ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దన్నారు.

ఉపాధి హామీ పనుల చెల్లింపుల్లో అవకతవకలు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహణ సందర్భంగా రూ.23,99,963 ఉపాధి హామీ పనుల చెల్లింపుల్లో అవకతవకలు జరిగినట్లు గుర్తించామని సామాజిక తనిఖీ ప్రిసైడింగ్ ఆఫీసర్ (అడిషనల్ డీఆర్డీఓ) దయాకర్ రావు సోమవారం తెలిపారు. మహబూబాబాద్ మండలంలోని గడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అత్యధికంగా రూ.1,62,356, హజారియా తండా గ్రామపంచాయతీ పరిధిలో అత్యల్పంగా రూ.3,568 కూలీలకు జరిపిన బిల్లుల చెల్లింపుల్లో వ్యత్యాసం వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మహబూబాబాద్ మండలంలోని 41 గ్రామ పంచాయతీల పరిధిలో 2019 డిసెంబర్ 1వ తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు మండలంలో జరిగిన రూ.16,67,83,492 ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికలో చర్చించారు. ఇందులో కూలీలకు రూ.13,74,53,05 చెల్లింపులు జరిపారు. మెటీరియల్ ఖర్చులు రూ.2,93,30,487 చెల్లింపులు జరిపినట్లు ప్రజావేదికలో డీఆర్పీలు వెల్లడించారు. మూడు రోజుల పాటు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించి అధికారులు సంబధిత బాధ్యులకు జరిమానాలు విధించారు. ఉపాధిహామీ ఉద్యోగులు, సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి విధించిన జరిమానాలపై వారికి ఇచ్చిన నోటీసుల ఆధారంగా వారు వ్యక్తిగతంగా ఈజీఎస్ ఉన్నత అధికారుల ఎదుట హాజరై ఇచ్చే వివరణ ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని దయాకర్ రావు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన నాలుగు క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేశామని రూరల్ ఎస్సై బి.రాంచరణ్ సోమవారం తెలిపారు. భువనగిరి పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలు పీడీఎస్ బియ్యంను కంబాలపల్లి చుట్టుపక్కల గ్రామాల్లో కొనుగోలు చేసి ఒక చోట నిలువ ఉంచి వాటిని మరొక చోటికి తరలించేందుకు సిద్ధమైనట్లు సమాచారం రాగా రూరల్ పోలీసు సిబ్బంది గ్రామానికి వెళ్లి పట్టుకున్నారన్నారు. పీడీఎస్ బియ్యం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సదరు మహిళలు బియ్యం కొనుగోలు చేసి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

మహబూబాబాద్ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ విషయంలో ప్రభుత్వం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐసీసీ ఆదివాసీ విభాగం వైస్ చైర్మన్ బెల్లయ్యానాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం బస్తాలు, ధాన్యం రాశులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నేతలు సందర్శించారు. కార్యక్రమంలో సోమ్లతండా సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మానుకోట పదో వార్డ్ కౌన్సిలర్ భూక్యా శ్రీను, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, బాలష్టి రమేష్ జెండా ఆవిష్కరించి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్, నాయకులు ఉపేందర్, రాజు, అంజయ్య, భిక్షపతి, విద్యాసాగర్, యాకయ్య, గోవర్ధన్, మనోహర్, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గూడూరు: ప్రభుత్వం విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహ్మద్ మహబూబ్‌అలీ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో సోమవారం టీపీటీఎఫ్ 10వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సోమ రవి, ఈక ఆదినారాయణ, నర్సయ్య, మమత, సంపత్, సుధాకర్ పాల్గొన్నారు.

పెద్దవంగర: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమాలకు పునరంకితం కావాలని జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య అన్నారు. మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయక్, జిల్లా కౌన్సిలర్ సురేష్,సురేంద్రకుమార్, శ్రీనివాస్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: బయ్యారంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిలర్ తండ సదానందం, నాయకులు కామిరె ఉప్పలయ్య, మీరా, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లింగరాజు, వీరన్న, రమేష్, వెంకటస్వామి, లక్ష్మయ్య, మౌలా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలో సంఘం నాయకులు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, నాయకులు గుండ్ల విజయ్‌కుమార్, దైద వెంకటేశ్వర్లు, మందాటి మధుసూధన్, సింగం మనోహర్, భిక్షపతి, గుగులోత్ వెంకన్న, ఎండీ రహీమొద్దీన్, బాలరాజు పాల్గొన్నారు.

తొర్రూరు: ఉపాధ్యాయ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు కొలుపుల శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో నాయకులు టి. హేమాద్రి, ప్రభాకర్, అనంతరెడ్డి, రమేష్, శ్రీనివాస్, రవీంద్రకుమార్, జనార్ధన్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకు టీపీటీఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తుందని టీ పీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వెంకట్రామనర్సయ్య, క్రాంతికుమార్, మోహన్, చంద్రారెడ్డి, బాలాజీ, నర్సింహరావు, భిక్షం పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు



గూడూరు: జెండా ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు



పెద్దవంగరలో..



గార్లలో..



కురవిలో..



నర్సింహులపేటలో..



నెల్లికుదురులో..



తొర్రూరులో..

కేసముద్రం: మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనంలో టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా కౌన్సిలర్ మునీర్, మండల అధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య, మోహనక్రిష్ణ, నర్సయ్య, అమీర్, అశోక్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: పేరుకుపోయిన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు జి.బాలు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా టీపీటీఎఫ్ పనిచేస్తుందని టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బాలాజీనాయక్, అజ్మీర సామానాయక్, రాములు, వాలునాయక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు టి.రవీందర్ జెండా ఆవిష్కరించారు. జిల్లా కౌన్సిలర్ శ్రీనువాస్, యాకయ్య, రామలింగం, షాపిజాన్ పాల్గొన్నారు.

పార్క్ పేరుతో భూములు లాక్కోవద్దు

మహబూబాబాద్: జిల్లా కేంద్రం శివారులో సాలార్ తండా సమీపంలో పార్క్ పేరుతో గిరిజనుల భూములను కేటాయించడం సరికాదని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో టీపీఓ నవీన్‌కు బాధితులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, బాధితులు ఉమ , కల్యాణ్, సోమేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన

దంతాలపల్లి: మండలంలోని గున్నేపల్లి రైతువేదికలో పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం మండలంలోని కుమ్మరికుంట్ల క్లస్టర్ పరిధిలో ఉద్యానవనశాఖ అధికారి రాకేష్, మండల వ్యవసాయాధికారి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆయిల్‌ఫాం పంటల సాగుపై సలహాలు, సూచనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఓలాద్రి మల్లారెడ్డి, సర్పంచ్ గండి వెంకట నారాయణ, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ కుమారస్వామి పాల్గొన్నారు.

రూ.19వేల వేతనం ఇవ్వాలి

గార్ల: పీఆర్‌సీ ప్రకారం గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు రూ.19వేల వేతనం చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సంఘం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం స్థానిక ఎంపీడీఓ జి.రవీందర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో దాను, కిషన్, రాందాస్, కుమార్, అశోక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరుతో మిల్లర్ల మోసం

తొర్రూరు: ధాన్యం తరుగు పేరిట రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు రావు డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తరుగు పేరుతో మిల్లర్లు రైతుల దగ్గర రూ.10వేల మేర వసూలు చేస్తున్నారని, ఇంత జరుగుతున్నా మిల్లర్లపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న రూ.10వేలు ఏ ఒక్క రైతుకు అందలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు కందాడి అచ్చిరెడ్డి, నలమాస సమ్మయ్య, బిక్షంగౌడ్, ధీకొండ శ్రీనివాస్, బచ్చలి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమేశ్వర్‌రావు

గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న పెదగాని సోమయ్య

పెద్దవంగర: రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ మండల స్థాయి కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సోమయ్య పాల్గొని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నరేంద్ర మోదీ పరిపాలన 9 సంవత్సరాలు విజయవంతగా ముగిసిన సందర్భంగా ఈనెల 30నుంచి వచ్చే నెల 30తేదీ వరకు చేపట్టే పలు కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, సోషల్ మీడియా కన్వీనర్ కట్బోజు భాస్కర్, తలారి సోమయ్య, జాటోతు సఖ్య పాల్గొన్నారు.

సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేట రెవెన్యూ పరిధిలోని బోట్యతండా గ్రామ పంచాయతీ శివారు జమ్మికుంట తండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గిరిజనుల ఆరాధ్యదైవం అయిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను సేవాలాల్ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అదే ఆలయంలో మేరమయాడి, జైహనుమాన్ విగ్రహాలను పూజారులచే ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర హాజరై దాత బానోతు కిషన్‌సింగ్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు అనురాధ, తాళ్లపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

అమరవీరుల ఆశయాలను సాధిద్దాం



గార్ల: మాట్లాడుతున్న గౌని ఐలయ్య


గార్ల: 1991 మే 29న కాచనపల్లిలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరులైన అమరవీరుల ఆశయ సాధన కోసం యువకులు ఉద్యమించాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో నిర్వహించిన అమరవీరుల వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గౌని మల్లేష్, సర్పంచ్ కుసిని బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: భూమి, భుక్తి, విముక్తి పోరాటాల్లో ముందుండి ప్రజల కోసం ప్రాణాలర్పించిన కాచనపల్లి అమరుల త్యాగాలు మరువలేనివని ప్రజాపంథా సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. సోమవారం బయ్యారంలో అమరవీరుల స్మారకస్థూపం నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదనరావు, పూర్ణచంద్రారెడ్డి, అప్పయ్య, రాము, గణేష్, కృష్ణ పాల్గొన్నారు.

కొత్తగూడ: పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అమరుల ఆశయాలను సాధిస్తామని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బూర్క వెంకటయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాలడుగు కృష్ణ స్మారక భవనంలో అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవేందర్, శ్రీశైలం, పుల్లన్న, సూర్యం, రాకేష్, రాంచంద్రు, సదానందం పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

మరిపెడ: మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను అధికారులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని ఎంపీపీ గుగులోతు అరుణ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మండల పర్యటన ఉన్నందున తాగునీరు, విద్యుత్ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శారద, ఎంపీడీఓ ధన్‌సింగ్, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, ఏపీఓ మంగమ్మ, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ అరుణ

పౌష్టికాహారం అందించాలి

గూడూరు: చిన్నారులకు, గర్భిణిలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని రాజనపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ప్రతీరోజు సమయానికి అనుకూలంగా పని చేయాలని టీచర్లకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలకు ఓటర్ నమోదుపై అవగాహన కల్పించారు.

కనీస సౌకర్యాలు కరువు

కురవి: ఉపాధి పనిచేసే కూలీలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా అన్నారు. సోమవారం నల్లెల్ల గ్రామంలో ఉపాధి పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడారు.

ఏఈకి వినతి

చిన్నగూడూరు: మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ ఏఈ నవ్యను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ఏఈని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు గంగన్న, కారోబార్ సత్యహరి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

హైదరాబాద్ తరలిన వీఓఏలు

నెల్లికుదురు: వీఓఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు హైదరాబాద్‌లో నిర్వహించే భహిరంగ సభకు నెల్లికుదురు మండలం నుంచి వీఓఏలు సోమవారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు, వీఓఏలు హనుమంతు, బిర్రు యాకయ్య, ఇందిర, రాధిక, మంజుల, తదితరులు ఉన్నారు.

ముందస్తు అరెస్ట్..

కొత్తగూడ: వీఓఎల సమ్మెలో భాగంగా హైదరాబాద్ లో జరిగే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా వీఓఎలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. సాయంత్రం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.



నెల్లికుదురు: హైదరాబాద్‌కు వెళ్తున్న వీఓఏలు

కేసముద్రం: మండలంలో ఐకేపీ వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు కాంచనపల్లి వెంకన్న, నాలం వెంకన్న, భుక్యా నెహ్రులను సోమవారం కేసముద్రం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

‘దీక్షా దివస్’ను జయప్రదం చేయండి



కరపత్రం ఆవిష్కరిస్తున్న చంద్రన్న

నెహ్రూసెంటర్: పోరాటాలు, ప్రాణత్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఆశించి ఫలితాలు, ఆకాంక్షలు నెరవేరలేదని ఈమేరకు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో జూన్ 2నుంచి 12వ తేదీ వరకు జిల్లా, మండల కేంద్రాల్లో దీక్షా దివస్ కార్యక్రమాలను నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పైండ్ల యాకయ్య, వీర్ల వెంకన్న, కొమురయ్య, వెంకన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్త సమాచారం

గంగాదేవి జాతర

మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేట గ్రామంలోని గంగాదేవి అమ్మవారి జాతర వేడుకలను యాదవుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ రఘు, గండి పుల్లయ్య పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

డోర్నకల్: డోర్నకల్ లోని విత్తన దుకాణాలను పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా దుకాణాల్లో విత్తనాల స్టాక్, రిజిస్టర్లను పరిశీలించారు. బ్రాండెడ్ విత్తనాలు కాకుండా నకిలీ విత్తనాలు అమ్మితే అట్టి దుకాణ యజమానిపై కేసులు నమోదు చేయడంతోపాటు, దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేస్తామని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటనారాయణ, బలరామ్, తదితరులు పాల్గొన్నారు.


క్షుద్రపూజల కలకలం

డోర్నకల్: మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం క్షుద్రపూజలు కలకలం రేపాయి. గ్రామంలోని కిన్నెర మధు ఇంటి ఆవరణంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేశారు. తెల్లవారు జామున చూసిన ఇంటి యజమాని మధు భయాందోళనకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు కావాలని తనపై కక్షతో ఇలాంటి క్షుద్రపూజలకు పాల్పడ్డారని మధు ఆరోపించారు.

నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబద్ అర్బన్: బీజేపీ పట్టణ నూతన కమిటీని ఎనుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచందర్ రావు సోమవారం తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా వెన్నమల సందీప్, కార్యదర్శిగా చిట్టిమల్ల శ్రీనును ఎన్నుకున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కొత్తగూడ: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కరాటే మాస్టర్ శ్రీకాంత్(35) కుటుంబానికి పలువురు ఆర్థికసాయం అందించారు. కాయ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రూ.10వేలు, శ్రీకాంత్ పిల్లల విద్యకు అయ్యే ఖర్చు బరిస్తానని హామీ ఇచ్చారు. శ్రీకాంత్ మిత్రులు రూ.40వేల ఆర్థికసాయం అందించారు. కరాటే మాస్టర్లు ఎండి అబ్బు, చంద్రశేఖర్, రవి పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి..

బయ్యారం: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బయ్యారానికి చెందిన తుపాకుల భిక్షంకు ఇర్సులాపురం బాల్యమిత్రులు సోమవారం రూ.8,500 ఆర్థికసాయం అందజేశారు. బాల్యమిత్రులు కిషోర్, నరసింహారావు, యాకూబ్‌పాషా, దేవేందర్, టీచర్ పాషా, సత్యనారాయణ, పాషా ఉన్నారు.

నియంతృత్వపాలన సాగిస్తున్న మోదీ

కేసముద్రం: నూతన పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపతిముర్ము చేతుల మీదుగా ప్రారంభించకుండా, ప్రధాని మోదీ ప్రారంభించడం అతని నియంతృత్వ పాలనకు నిదర్శనమని టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రూనాయక్ ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, వెంకన్న, వెంకటయ్య, సారయ్య, సుమలత, యాకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

బయ్యారం: బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో నివాసం ఉండే కొల్లా వెంకటేశ్వరరావు ఐదెకరాలలో పండిన వరిగడ్డిని ఇంటి ముందు వామి వేశారు. సోమవారం గడ్డివామికి నిప్పంటుకొని మంటలు చేలరేగగా మహబూబాబాద్ అగ్నిమాపక సిబ్బంది వాహనంతో వచ్చి మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో రూ.50వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు పేర్కొన్నారు.

ఉత్తమ సేవకు ద్వితీయ బహుమతి



న్యూశాయంపేట: భారత వికాస్ పరిషత్ ప్రాంత వర్క్‌షాప్ హైదరాబాద్‌లో ఆదివారం జరిగింది. ఈసందర్భంగా వికాస్ పరిషత్ ఉద్దేశాలు, లక్ష్యాలు, బ్రాంచ్‌లో తీసుకోవాల్సిన చర్యలు, సంస్కార్, సహయోగ్ సేవ సంపర్క్ సమర్పన్ గురించి వివరించారు. ఈక్రమంలో బీవీపీ బ్రాంచ్ స్థాయిలో ఉత్తమ సేవలకు గాను మానుకోట శాఖకు ద్వితీయ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బండి నరేందర్‌రెడ్డి, కార్యదర్శి మార్గం శ్రీనివాస్, కోశాధికారి జయప్రకాశ్ లోయ పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు



నెల్లికుదురు: గ్రామాలల్లో కొలువై ఉన్న గ్రామ దేవతలను పూజిస్తే సకల శుభాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ గ్రామ దేవతలను పూజించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఆఖేరు వాగు సమీపంలో ఉన్న గంగమ్మతల్లి జాతర సోమవారం వైభవంగా జరిపారు. ఈజాతరకు ఎమ్మెల్యే బానోత్‌శంకర్ నాయక్, సతీమణి డాక్టర్ సీతామహక్ష్మి, స్థానిక నాయకులతో కలసి గంగమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వెన్నాకుల వాణి శ్రీనివాస్, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.